# నవ్వుల తోటలో పువ్వుల మంట

"శ్రీ రఘువర నీ నగుమోమూ కనలేని–" అని త్యాగరాజు నగుమోము కోసం వాచిపోలేదా ? అంటే మొహం నవ్వుతూ వుండకపోతే ఆ మొహం దేవుడిదైనా సరే చూట్టానికి బావోదని తాత్పర్యం.

నవ్వటం ఇంటికీ ఒంటికీకూడా చాలా మంచిది అంటారు ఫన్ డాక్టర్లు. దుమ్మలగొండి అడవిలో అరుస్తూంటే అచ్చం మనిషి నవ్వినట్లుంటుందిట. ఈ విశాల విశ్వంలో మనిషికి తప్ప మరే జీవికీ నవ్వే గుణమూ, అవకాశమూ లేదు. జంతువులూ మృగాలూ, పక్షులూ అన్నీ ఆడతాయి, పాడతాయి, అరుస్తాయి, కరుస్తాయిగాని నవ్వలేవు. ఆకలి వుంది, దుఃఖం వుంది, భయం వుంది, క్రోధం వుంది, పగ వుంది, కామం వుంది (కోరిక లున్నాయి) కాని నవ్వొక్కటే లేదు వాటికి, నవ్వుకి మనిషి పెట్టి పుట్టాడు.

మనవాళ్ళు నవ్వుల్నీ, పువ్వుల్నీ కలిపి నవ్వుల – పువ్వులని అన్నారు. పువ్వులంటే పురుషు లెట్లాగవుతారు స్త్రీలే. మాటకిముందు కిసుక్కుమని నవ్వేది స్త్రీలే ? నవ్వే ఆడదాన్ని ఏడ్చే మగాడ్ని నమ్మకూడదన్నారు మన ఫూల్స్. ఆడదసలు నవ్వనేకూడదా ? మగాడు నవ్వాలి అడది ఏడవాలని అందులోని గడుసుతనం. మగాడు నవ్వితే ఏడిచినట్లుంటుంది. నవ్వితే ఆడదే నవ్వాలి. మగాళ్ళకంటే మన ఆడాళ్ళే బాగా నవ్వుతారని నేను ఛాలెంజీచేసి చెప్పగల్ను. మాటకు ముందు నవ్వటం అలాగుంచండి. నవ్వకుండా మాట్లాడలేరు ఆడాళ్ళు. ఏడ్చే మగాడ్ని నమ్మకూడదన్నారు కాని ఆ ఏడు పేదో మనదగ్గర ఏడవ్వద్దంటే సరిపోతుంది కదా ! మగాళ్ళు మన్లా నవ్వలేరు. మన్లా

ఏడవనూ లేరు. కాని ఏడిపించడానికి తయారవుతారు. ఆడాళ్ళను అయిన్దానికీ, కాన్దానికీ ఏడిపించడం వాళ్ళకో హాబీ.

నవ్వడానికీ నవ్వుకోడానికీ జీవితంలో వున్న అవకాశాము్లు చాలా తక్కువే. నవ్వటం ఒక రిలీఫ్ కాగా– ఏడవటం అంతకంటే పెద్ద రిలీఫ్ అనుకోండి. అందుకే నవ్వేవారి ముందు జారిపడకూడదన్నారు. మన ఏడుపు ఇంకొకరికి నవ్వుకి కారణం కాకూడదదెంత మాత్రం కాకూడదు. నవ్వులో డేంజరుందని పసికట్టిన వాళ్ళు నవ్వు నాలిగిందాల చేటన్నారు. లక్ష్మణస్వామి నవ్వుకథ మీ ముసలమ్మల్నడిగి పాడించు కొనండి. లక్ష్మణస్వామి నవ్వు సొంత బ్రదర్కే కోపం తెచ్చింది. అకాలీ రైన్సులాగ అకాలీ లాఫ్టర్ కొంపల్ముంచుతుంది. అనుమాన ప్పురుషుల ముందు అనసూయలాటి ఆడదికూడా నవ్వకూడదు. నవ్వులో నిప్పులాటి అనుమానం దాక్కొనుంటుంది. ద్రౌపది సుయోధనుడు మయసభలో కాల్జారి వీళ్ళ కొలనులో పడ్డందుకేగా నవ్వింది. అ నవ్వు పాండవ కులానికే ముప్పు తెచ్చింది గనుక ఆడది అంతలా విరగబడి షోగ్గా నైసుగా సిల్లీగా నవ్వకూడదు. రూల్సు అలాగ ఏడిశాయి మరి. పబ్లిగ్గా ఏడవాలిసొస్తుంది. నవ్వు అనేది ఆలోచించి నవ్వాల్సిన విషయమైతే ఏడుపొస్తుంది కాని నవ్వొస్తుందా? నవ్వుకీ, ఆలోచనకీ ఆమడదూరం.

నవ్వు పుట్టించే పదార్థాల్లోకల్లా ముఖ్యమైనవి కార్టూనులు. ఆఫ్ కోర్సు. కార్టూన్ల వెనకే జోకులు. జోకాతురాణాం నభయం న లజ్జా— కార్టూన్లు - జోకులూ వేసే వారికి భయమూ లజ్జా రెండూ వుండవు. మరో నగ్న సత్య మోటిందులో వుంది. అది ఎట్టి దనగా - వ్యాపార ప్రకటనలకు నీతీ, కార్టూన్లకు, జోకులకీ ఎంగిలీ లేదంటారు. ప్రేమికు లకుకూడా ఎంగిలి అంటూ అనేవి వుండవనుకోండి. జోకులకు అధర్షిప్పు ఓనర్షిప్పూ రెండూ వుండవు. వావీ వరసాకూడా వుండవు.

కొందరంటారుకదా - జోకులూ కార్టూనులు శృతిమించి రాగాన పడకూడదని, శృతి మించనిదే,శోభించవని మరికొందరు యాగీచేస్తారు.

జోకుల్నీ కార్టూన్లనూ దీపావళికి బండర్లోలా. తూటాలను ఎగస్పార్టీవారు విసిరినవి అవే పుచ్చుకునివిసిరి తిప్పికొట్ట వచ్చును. ఈ తిప్పి కొట్టడంలో చేతిలోనే తుస్సు మనకుండానూ చేతులు కాలకుండాను చూసుకోవాలి.

కార్టూన్లంటే అవి మన జీవితాలమీంచి దూసుకుపోయే వ్యంగ్య రేఖలు. మన గురించి కొన్ని చవకబారు ట్రూత్స్‌ని అవి ముక్కుమీద గుద్దినట్లు నిలేసి చెప్తాయి.

కార్టూన్లు ఏడిపించటం కోసం వేస్తారా నవ్వించటం కోసం వేస్తారా అని కొందరికి అనుమానం. సొసైటీకి కార్టూన్ మంచి ఒకటో రకం టానిక్స్ లాటివని నా అభిప్రాయం, కోతిమార్కు కిరసనాయిలు బుడ్డి దీపం వెలిగించి, అజ్ఞానాంధకారాన్ని పటాపంచలు చేస్తున్నామని కులికేవారికి "జ్ఞాన మొసగరాదా" అని నేను ప్రార్థిస్తాను.

టానిక్స్ చేదుగానూ, పుల్లగానూ, తీపిగానూ, వగరుగానూ మంచి పొగరుగానూ వుండొచ్చు. కార్టూన్లు మిత్రభేదానికీ, మిత్రలాభానికీ సంధీ. విగ్రహాదులకు బాగా పనికొస్తాయి. కార్టూనిస్టు కుంచె అది ఒకప్పుడు ప్రమదల చేతిలో ప్రమిదలా చీకట్లను పటాపంచలు చేస్తుంది. ఒకప్పుడది పడుచు ఇల్లాలి ముంతెడు కొప్పులో తురిమిన సన్నజాజి పూల దండలా ఘుమఘుమలాడ్తుంది. విసన కర్రలా సేద తీరుస్తుంది. మంచినీళ్ళ "కూజాలా" చల్లగా బ్రతుకులో తడి ఆర్చుకుపోకుండా కాపాడుతుంది. వ్యంగ్య రేఖలకు ముఖం ముడుచుకునే వారిని కుత కుతమని పుడికిస్తూనే కితకితలుపెట్టి నవ్విస్తుంది. సొసైటీలోని రాస్కెల్సుని స్కౌండల్సుని బిగ్‌యాసులనూ నిర్దాక్షిణ్యంగా కమ్చీ తీసుకుని ఎడాపెడా వాయగొడ్తుంది.

అంచాత మన నరంలేని నాలికను కార్టూనిసుల కుంచెమీదకు తిప్పకూడదు. నిజాన్ని తిరగేసి బోర్లేసి నేలమీద బరాబరా యీడ్చుకు రావటం కార్టూనిస్టు జన్మ హక్కు! తిట్టు కవిత్వంలాగ, తిట్టే వ్యాసం లాగ, తిట్టు సంగీతం, కార్టూన్ వుంటాయి.

కార్టూనిస్టు కోసం ఎవరూ వ్యాకరణాలూ. నీతి చంద్రికలూ పదబంధ పారిజాతాలూ రచించనక్కర్లేదు. ఈ మ్యాడ్‌మ్యాడ్‌మ్యాడ్ వరల్డులో ఎవరిక్కావల్సిన నీతి వారు వెతుక్కోగల్రు. నీతులు క్వైన్సైన్మాత్రుల్లాటివి. క్వైన్సైన్మాత్రుల్ల కార్టూనిస్టు మ్రింగడు కాక మ్రింగడు. అతగాడికి లోకమే గురువు- లోకమే తల్లి, లోకమే తండ్రి, గూరూగారు చెప్పినట్లు "ఈ నోకంలో యేటుంది? మంచా - చెడా? కాదు. లాభవూ నష్టవేకద" లాభవొచ్చే పని అతను మాన్డు, నష్ట వొచ్చేపని అతను చెయ్డు, దట్సాల్ ఐటోల్డ్‌ది నాస్టీ ట్రూత్!